## క్లుప్తంగా

### ఘనంగా మారెమ్మ పండుగ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి, ఎన్నారం గ్రామాల్లో మారెమ్మతల్లి బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా అమ్మవారి కల్యాణాన్ని నిర్వహించారు. పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఎన్నారంలో జరిగిన వేడుకల్లో టీపీసీసీ మాజీ కార్యదర్శి ద్వైద రవిందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెల్లంకిలో జరిగిన వేడుకల్లో ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, మాజీసర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, వున్న నరసింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి, నకిరేకంటి స్వప్న రవీందర్ ఉత్సవకమిటీ చైర్మన్ ఎడ్ల నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న పీవైఎల్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 29న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో పీడీఎస్‌యూ, పీవైఎల్ రాష్ట్రకమిటీల ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పీవైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. రాకేశ్, సోమేశ్, అన్వేష్, పరమేశ్, దిలీప్, నాగరాజు, పవన్ పాల్గొన్నారు.

### ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

రామన్నపేట : ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఎం నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. కార్యక్రమంలో గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, కల్లూరి సైదమ్మనాగేష్, పావిరాల మత్స్యగిరి, జనపాల లక్ష్మన్, బైకాని రమేష్, ఉపేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీలకు రూ.300 వేతనం ఇవ్వాలి

సంస్థాన్ నారాయణపురం : ఉపాధి కూలీలకు రూ.300ల వేతనం ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చిమిర్యాల గ్రామంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసాచారీ, తుమ్మల నర్సిరెడ్డి, జంగయ్య, గడ్డం శిరీష, రేణుక, సరిత, శాంతమ్మ, పెంటమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మార్కండేయ చేనేత సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీరాములు, ఉపాధ్యక్షుడిగా గుజ్జ రాజ మల్లయ్య, ఎర్రగుంట లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పెంటెంబ బాల్ నర్సయ్య, సహాయ కార్యదర్శిగా ఎర్రగుంట గణేశ్, చిలుక నాగార్జున, కోశాధికారిగా గుజ్జ లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా గుజ్జ రాజయ్య, ఎక్కగుంట తిరుమలేశ్, చింతకింది సంతోష్‌కుమార్, ఎర్రగుంట బాలక్రిష్ణ, గుజ్జ నరేశ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మార్కండేయ చేనత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మగౌరవ వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలి

భువనగిరి : జూన్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'గిద్దగళం–ఏపూరి ఆట' మాదిగ జాతీ ఆత్మగౌరవ వర్క్ షాప్‌ను జయప్రదం చేయాలని ప్రముఖ కవి, గాయకులు ఏపూరి సోమన్న, గిద్దె రాంనర్సయ్యలు కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణను కలి శారు. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహించనున్న వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, ప్రొఫెసర్ కాశీం హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశానికి విద్యావంతులు, మేదావులు,కవులు, కళాకారులు, రచయితలు హాజరు కావాలని కోరారు.

### దేగల లక్ష్మమ్మకు నివాళి

వలిగొండ : బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు దేగల పాండరి మాతృమూర్తి దేగల లక్ష్మమ్మ ప్రథమ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, పనుమటి మమత నరేందర్రెడ్డి, ఎంపీటీసీ పల్సం రమేష్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1998–99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠాలు బోధించిన ఆనాటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు సత్తయ్య, అంజయ్య, దైవాధీనం, సంజీవరెడ్డి, పాపయ్య, బిక్కు, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు శాగ చంద్రశేఖర్‌రెడ్డి, సప్పిడి వెంకట్‌రెడ్డి, బండమీది మల్లేష్, వేణుకుమార్, సుధాకర్, లింగస్వామి, ముత్యాలు, జెనందా, మహేందర్, సురేష్, గోవర్ధన్, మహేశ్వర్, హిమబిందు, మహేశ్వరి, మంజుల, శ్రావణి, జ్యోతి, మంజుల, శోభారాణి, సంధ్యారాణి, పారిజాత, నాగమణి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ సంతోష్ విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన 1998–99బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరునొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు నాగభూషణంతో పాటు ఉపాధ్యాయులను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గిన్నీస్ వరల్డ్ గ్రహీత చిక్క భానుప్రకాశ్, గుండు బద్రీనారాయణ, పీసర్ల మహిపాల్‌రెడ్డి, పీసర్ల రవీందర్‌రెడ్డి, భోగ బాలమణి, గుండు నవీన్, వనం వెంకటరమణ, చింతకింది శ్రీనివాస్, రుద్ర భార్గవి, కుడికాల బలరాం, తడక నరేశ్, శేఖర్, దొంతలమోని భగవాన్, అరుణ్‌కుమార్, రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండంలోని రఘునాథపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1998–99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 25 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకుని ఆనాటి జ్ఞాపకలాను గుర్తుచేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు బాస్కర్, వెంకటపతి, సందిల దామోదర్, మిట్ట అంజయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో 2003–04 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తంరాజు, నాగరాజు, శోభ, పూర్వ విద్యార్థులు సురేష్, శ్రీను, వెంకటాచారీ, గణేష్, నర్సిరెడ్డి, లింగస్వామి, ధనలక్ష్మి, జ్యోత్స్న, మమత, సల్మా, రవి, సైదులు పాల్గొన్నారు.

**విజ్ఞాన భారతి హైస్కూల్‌లో..**

భువనగిరి : పట్టణంలోని విజ్ఞాన భారతి హైస్కూల్‌లో 2002–2003 బ్యాచ్‌కు పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల ప్రశాంత్‌రెడ్డి, మంచాల సృజన, మట్ట మధు,జిల్లా రమేష్,బాలకృష్ణ, అనిల్,మనోజ్‌కుమార్, పూజిత, షాలిని,సంధ్య, సుధా తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



భువనగిరి : విజ్ఞాన భారతి హైస్కూల్‌లో..



సంస్థాన్ నారాయణపురం: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థుల



భూదాన్‌పోచంపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



రాజాపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

## 'చెత్త'కుప్పకు రిక్షాలు





పెద్దరావులపల్లిలో చెత్తకుప్పలో పడేసిన చెత్త సేకరణ రిక్షాలు

భూదాన్‌పోచంపల్లి : స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలకు అందజేసిన చెత్త సేకరణ రిక్షాలు నిర్వహణ లేక చెత్తకుప్పకు చేరాయి. గతంలో గ్రామపంచాయతీ జనాభాను బట్టి రెండు నుంచి 8 వరకు చెత్త సేకరణ రిక్షాలను అందజేశారు. కొద్దీ రోజులు గ్రామపంచాయతీ సిబ్బంది రిక్షాలలో చెత్తను సేకరించారు. అనంతరం సిబ్బంది కొరత ఇటు సరైన నిర్వహణలేక రిక్షాలు మూలకుపడ్డాయి. మరమ్మతులు చేపట్టకపోవడంతో తుప్పుపట్టి నిరుపయోగంగా మారాయి.

## కట్ట మైసమ్మకు పూజలు



పూజలు చేస్తున్న మత్స్య కార్మికులు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో ఆదివారం మత్స్య కార్మికుల సహకారం సంఘం ఆధ్వర్యంలో కట్టమైసమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ప్యారారం రాములు, ఉపాధ్యక్షులు పెంటబోయిన నర్సింహ్మా, బుంగపట్ల రాజయ్య,తత్తరి సత్యనారయణ, గౌటి నర్సింహ, పాండు, నర్సింహ, బుంగ పట్ల హరికృష్ణ,మంద వెంకటేష్, మల్లయ్య, రాజు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాల మహోత్సవం



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

భువనగిరి రూరల్ : మండలంలోని నందనంలో ఆదివారం దుర్గమ్మ, కాటమయ్య పండుగ బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రావి సురేందర్‌రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్, రమేష్ గౌడ్, ఎంపీటీసీ పారిజాత, ప్రభాకర్, లక్ష్మయ్య ఉన్నారు.

## విద్యుదాఘాతంతో మేక మృతి

భువనగిరి క్రైమ్ : మండలంలోని రెడ్డినాయక్ తండాలో విద్యుదాఘాతంతో మేక మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. మండలానికి చెందిన ధరావత్ హరిలాల్ నాయక్ తన మేకను మేతకు తీసుకెళ్లాడు. సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది.

## నాసిరకం ఐస్‌క్రీమ్‌ల పట్టివేత

వలిగొండ : నాసిరకం ఐస్‌క్రీమ్‌లు తయారీ చేసి అమ్ముతున్న దుకాణంపై పోలీసులు ఆదివారం దాడులు చేశారు. వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రాపోలు శ్రీహరి ఐస్‌క్రీమ్ దుకాణంపై దాడులు చేశారు. దుకాణంలో గడువు ముగిసిన, నాసిరకం ఐస్‌క్రీమ్‌లను పట్టుకున్నారు. దీంతో దుకాణ నిర్వాహకుడు శ్రీహరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

# బెల్లి లలితకు ఘన నివాళి



భువనగిరి : బెల్లి లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : బెల్లి లలిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలిత వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగెట్ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, బీఎస్‌పీ రాష్ట్ర నాయకుడు బట్టు రాంచంద్రయ్య, బెల్లి సూర్యప్రకాష్, వెన్నెల, మహమ్మద్ రఫీ ఉద్దీన్, నాయకులు పిట్టల బాలరాజు పాల్గొన్నారు. బెల్లి లలిత కుమారుడు సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో బెల్లి లలిత వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్,బర్రె జహంగీర్, తంగళ్లపల్లి రవికుమార్,బట్టు రాంచంద్రయ్య, కృష్ణ, సతీష్, పూస శ్రీనివాస్, పుట్ట వీరేష్, అవుశెట్టి రమేష్,వెంకటేష్, యాదయ్య, బాలు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం బెల్లి లలిత వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లి లలిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహ రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహరెడ్డి, బెల్లి లలిత కుమారుడు శ్రీరామ్ మురళీకృష్ణ, నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, పురుగుల వెంకన్న, లెంకల వేణు, గడ్డం నర్సింహ, ఎండీ అయాజ్, దాసరి ప్రవీణ్, కారుపోతుల వెంకన్న, నరేందర్, షేక్ బాబర్, సురిగల శివ, నవీన్, శ్రీను, మణికంఠ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బెల్లి లలిత వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గణం నర్సింహ, వీరమళ్ళ కార్తిక్, అందె నరేష్, బైకని నరేందర్, నాతి లక్ష్మణ్, కొప్పు రామకృష్ణ, మహేందర్, యాదయ్య, గాలయ్య, యాదగిరి, నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో బెల్లి లలిత వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ , నాయకులు గవ్వల సిద్దేశ్వర్, బొడ్డు భాస్కర్, వస్పరి సుధాకర్, వెంకటయ్య, వెంకటేష్, సామల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలోని శ్రీ కృష్ణయాదవ్ సంఘం ఆధ్వర్యంలో బెల్లి లలిత వర్ధంతిని తెలంగాణ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లి లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సంతోష్‌నాయక్, గుండె బోయిన రాజుయాదవ్, పడాల శ్రీనివాస్, నర్సింహ యాదవ్ ఐలేష్‌యాదవ్, మల్లేశ్ యాదవ్, జీవన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులు.. భారీ వర్షం



చౌటుప్పల్‌లో ఈదురుగాలుల బీభత్సానికి లేచిపోయిన కోళ్లఫారం పైకప్పు



చౌటుప్పల్ : వ్యవసాయ మార్కెట్‌లో వర్షపు నీటి నుంచి ధాన్యాన్ని ఎత్తుతున్న రైతు



భూదాన్‌పోచంపల్లి : ఈదురుగాలులకు ధ్వంసమైన ఇంటి పైకప్పు



భూదాన్‌పోచంపల్లి : వంకమామిడిలో కూలిన ముత్యాలమ్మదేవి ఆర్చి

జిల్లాలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. పలుచోట్ల రోడ్లకు అడ్డంగా చెట్లు కూలిపోయాయి. దీంతో ప్రయాణికులు అవస్థలకు గురయ్యారు. విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మలు పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులపై టార్పాలిన్లు గాలికి ఎగిరిపోవడంతో ధాన్యం తడిసింది. వడ్ల కుప్పల కిందికి చేరిన నీటిని తొలగించేందుకు రైతులు నానా అవస్థలు పడ్డారు. నివాసగృహాలతో పాటు కోళ్లఫారాల పైకప్పు రేకులు గాలికి లేచిపోయాయి.

- సాక్షి నెట్‌వర్క్

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

చౌటుప్పల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ఏర్పాట్లు పూర్త చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని సాన్‌జాన్ స్కూల్‌లో డివిజన్ పరిధిలోని చౌటుప్పల్, నారాయణపురం, రామన్నపేట, వలిగొండ, పోచంపల్లి మండలాలకు ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. డివిజన్ పరిధిలో మొత్తం 13875మంది ఓటర్లు ఉండగా.. వారిలో 8417మంది పురుషులు, 5458మంది మహిళలు ఉన్నారు. చౌటుప్పల్‌లో–5, నారాయణపురంలో–02, రామన్నపేటలో–3, వలిగొండ –3, పోచంపల్లి-02 చొప్పున డివిజన్‌లో మొత్తంగా 15పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సామగ్రి పంపిణీని డివిజన్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శేఖర్‌రెడ్డి పర్యవేక్షించారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా మొత్తం 1966 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్‌బూత్‌లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఓటర్లు పోలింగ్‌బూత్‌లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్‌ఫోన్లు, పెన్నులకు అనుమతి లేదన్నారు. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

ఆత్మకూరు(ఎం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణకు మండలంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 401,402 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 1563 మంది పట్ట భద్రులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

మోత్కూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణకు మండలంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మోత్కూరు మండలంలో 1496 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 419, 420 బూత్‌లను ఏర్పాటు చేశారు. 419 బూత్‌లో పురుషులు 507 మంది, మహిళలు 282 మంది, 420 బూత్‌లో పురుషులు 485 మంది, మహిళలు 222 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

బొమ్మలరామారం: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసరావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని ఎన్నికల సిబ్బంది, పోలీస్‌లకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలకు ఆదివారం ఎన్నికల సామగ్రి చేరింది. పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

మోటకొండూర్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం సాయంత్రం పోలింగ్ కేంద్రానికి ఎన్నికల అధికారులు చేరుకున్నారు. మండల వ్యాప్తంగా 1054 పట్టభద్రులు ఉండగా అందులో 690 మంది పురుషులు, 364 మంది మహిళా ఓటర్లు ఉన్నారని తహసీల్దార్ శాంతిలాల్ తెలిపారు.

వలిగొండ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో 3561మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

ఆలేరురూరల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని 399 పోలింగ్ స్టేషన్‌లో 1136 మంది పట్టభద్రులు, కాగా 400 పోలింగ్ స్టేషన్‌లో 995 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ కేంద్రంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో మొత్తం 992 మంది ఓటర్లు ఉన్నారని మండల తహసీల్దార్ శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు.

సంస్థాన్ నారాయణపురం : పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రం పరిధిలో 723 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

భువనగిరి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ బాలుర జూనియర్ కళాశాలలో 3, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 3 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.



చౌటుప్పల్ : డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రిని సరిచూసుకుంటున్న సిబ్బంది



చౌటుప్పల్‌లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో బ్యాలెట్ పేపర్లను ప్యాకింగ్ చేస్తున్న అధికారులు



చౌటుప్పల్ : డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో అధికారులకు సూచనలు చేస్తున్న ఏఆర్‌ఓ



చౌటుప్పల్ : సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఆర్టీసీ బస్సులు



మోత్కూరు : పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది



ఆత్మకూరు(ఎం) : ఎన్నికల సామగ్రితో సిబ్బంది



బొమ్మలరామారం : పోలింగ్ సామగ్రితో సిబ్బంది



అడ్డగూడూరు : పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు సరిచూసుకుంటున్న సిబ్బంది



గుండాల: పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది



వలిగొండ : పోలింగ్ కేంద్రానికి ఎన్నికల సామగ్రితో వస్తున్న సిబ్బంది